నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
3 ఏప్రిల్ 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# బిట్‌శాట్-2024

బిట్స్... బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థగా పేరుగాంచినది. ప్రస్తుతం దేశంలో ఐదు క్యాంపస్‌లతోపాటు దుబాయ్ క్యాంపస్ నుంచి కూడా బిట్స్ సంస్థ విద్యను అందిస్తుంది. ఐఐటీలకు దీటుగా పేరుగాంచిన ఈ సంస్థలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులతో పాటు ఎమ్మెస్సీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే బిట్‌శాట్-2024 చివరితేదీ ఏప్రిల్ 11న ముగియనున్న నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా....



బిట్స్: బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్. దీన్ని 1964లో ప్రారంభించారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ స్థాయి కలిగి ఉంది. పిలానీ, హైదరాబాద్, గోవా, దుబాయ్‌లతోపాటు ముంబైలో బిట్స్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, బిట్స్ లా స్కూల్ క్యాంపస్‌లు ఉన్నాయి.




### ముఖ్యతేదీలు

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: ఏప్రిల్ 11
వెబ్‌సైట్: https://www.bitsadmission.com

## బిట్‌శాట్-2024

- బిట్స్ అడ్మిషన్ టెస్ట్. దీని ద్వారా ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ ఇయర్ డిగ్రీ ప్రోగ్రాముల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

ప్రవేశాలు కల్పించే క్యాంపస్‌లు

- పిలానీ క్యాంపస్, కేకే బిర్లా గోవా క్యాంపస్, హైదరాబాద్ క్యాంపస్

క్యాంపస్‌ల వారీగా కోర్సులు

1. పిలానీ

- **బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఈఐ, ఈసీ, మెకానికల్, మ్యానుఫ్యాక్చరింగ్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్
- బీఫార్మసీ, ఎమ్మెస్సీ (బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్), ఎమ్మెస్సీ (జనరల్ స్టడీస్)

2. కేకే బిర్లా గోవా క్యాంపస్

- బీఈ (కెమికల్, కంప్యూటర్ సైన్స్, ఈసీ, ఈఈ, ఈఐ, మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్, మెకానికల్), ఎమ్మెస్సీ (బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథ్స్, ఫిజిక్స్)

3. హైదరాబాద్ క్యాంపస్

- బీఈ (కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఈసీ, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఈఐ, మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్, మెకానికల్), బీఫార్మా, ఎమ్మెస్సీ (బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్)

## బిట్‌శాట్‌కు ఎవరు అర్హులు ?

- కనీసం 75 శాతం మార్కులతో (గ్రూప్ సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం మార్కులు) ఇంటర్ లేదా తత్సమాన కోర్సు (మ్యాథ్స్/బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక:** బిట్‌శాట్-2024లో వచ్చిన మార్కులు/ర్యాంక్ ఆధారంగా
- **నోట్:** బిట్‌శాట్‌ను రెండు సెషన్లలో నిర్వహిస్తారు. అభ్యర్థులు రెండు సెషన్లు రాయవచ్చు. దేనిలో ఎక్కువ మార్కులు వస్తే దాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

